# నినాదం

నిఖార్సైన జర్నలిజం

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | శనివారం, 15 ఆగస్టు 2026




02

## అక్రమంగా తరలిస్తున్న

# పిడిఎస్ బియ్యం

- లారీ పట్టివేత.
- సుమారు 30 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం.
- 632 పాలిథిన్ కవర్లలో అక్రమంగా తరలింపు.
- ఇద్దరు డ్రైవర్లు,బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు.
- పిట్లం పోలీసుల పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ.

## ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం..

# అధికార యంత్రాంగంపై చర్చ

20 రోజులు దాటినా అందని కుల, ఆదాయ సర్టిఫికెట్లు

పెన్షన్ దరఖాస్తుదారులకు ఇబ్బందులు.. త్వరగా జారీ చేయాలని బిఆర్ఎస్ నేతల వినతి

ఆత్మకూర్ జీపీఓపై ఏసీబి చర్యలతో ప్రభుత్వ సేవల తీరుపై చర్చ



02

మెట్ పల్లి ఆగస్ట్ 14 ( నినాదం): కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోందని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని చెబుతున్నారు. కొందరికి దరఖాస్తు చేసి 20 రోజులు దాటినా సర్టిఫికెట్లు అందలేదని పేర్కొంటున్నారు. మరోవైపు ఆత్మకూర్ గ్రామపంచాయతీ జీపీఓ రూ.5 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన ఇటీవల వెలుగులోకి రావడంతో మండలంలో ప్రభుత్వ సేవల నిర్వహణపై చర్చ జరుగుతోంది.

### 20 రోజులు దాటినా..

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మెట్‌పల్లి మండల పరిధిలో పలువురు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తు చేసి 20 రోజులు దాటినా కొందరికి సర్టిఫికెట్లు అందలేదని చెబుతు న్నారు. దరఖాస్తుల పరిస్థితి తెలుసుకునేందుకు కార్యాలయానికి వెళ్తే పరిశీలనలో ఉన్నట్లు సమాచారం ఇస్తున్నారని పేర్కొంటున్నారు. అవసరమైన పత్రాలు సమర్పించినప్పటికీ సర్టిఫికెట్లు అందకపోవడంతో విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెన్షన్ తదితర దరఖాస్తుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంటున్నారు.

### పెన్షన్ దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని కోరుతూ మెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తుదారులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా నిబంధనల ప్రకారం దరఖాస్తులను త్వరగా పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరారు.

## కొత్త బాధ్యతలు.. కొత్త లక్ష్యాలు..

### బిక్కనూర్ నూతన ఎంపీడీవోగా సవిత

బిక్కనూర్ ఆగస్టు14(నినాదం):బిక్కనూర్ మండల నూతన మండల అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) సవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడ్వాయి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన ఆమెకు పదోన్నతి లభించడంతో బిక్కనూర్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పదవీ బాధ్యతలను చేపట్టిన సవితకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.



## మోదీ పాలనకు చరమగీతం పాడాలి

- సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి
- జగిత్యాల జిల్లా కేంద్రంలో ముగిసిన సిపిఐ పాదయాత్ర
- పాత బస్టాండ్ చౌరస్తాలో రోడ్ షో
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

02



## మెట్‌పల్లి కమిషనర్ నియామకంపై స్పష్టత ఇవ్వాలి..

- కేడర్, సీనియారిటీ, అర్హతలను పరిశీలించారా?
- నియామకంపై సమగ్రంగా వివరాలు వెల్లడించాలి
- ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు అల్గొట్ సాయికుమార్

02



# ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం..
# అధికార యంత్రాంగంపై చర్చ



### ఏసీబి వలలో ఆత్మకూర్ జీపీఓ

ఇదిలా ఉండగా.. ఇటీవలే మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామపంచాయతీ జీపీఓ రాజేశ్ ఓ రైతు నుంచి రూ.5 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు తాజా సమాచారం. పట్టా పాస్ పుస్తకంలో తప్పుగా ముద్రితమైన పేరును సవ రించే విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఈ చర్య చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

### తహసీల్దార్ హాజరుపై స్పష్టత ఏది?

జీపీఓ ఘటన అనంతరం సంబంధిత తహసీల్దార్ విధులకు హాజరు కావడం లేదని కొందరు స్థానికులు చెబుతున్నారు. అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ లేదు. తహసీల్దార్ విధులకు గైర్హాజరు కావడానికి కారణం ఏమిటన్నది సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. జీపీఓపై ఏసీబీ చర్యలకు, తహసీల్దార్ హాజరుకు ఏమైనా సంబంధం ఉందా? అనే విషయంపైనా అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

### నకిలీ పత్రాల కేసుతోనూ చర్చ

మరోవైపు ఇటీవల మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో నకిలీ పత్రాల వ్యవహారానికి సంబంధించి కేసు నమోదైందని, ఓ డాక్యుమెంట్ రైటర్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున పూర్తి వాస్తవాలు అధికారిక విచారణ అనంతరం వెలుగులోకి రావాల్సి ఉంది.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు విద్య, పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర ప్రభుత్వ సేవలకు అవసరమైన నేపథ్యంలో వాటి జారీలో అనవసర జాప్యం లేకుండా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, వాటి పరిశీలన ఏ దశలో ఉందన్న వివరాలను అధికారులు వెల్లడించి, అర్హులైన వారికి నిబంధనల మేరకు సర్టిఫికెట్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవలు పారదర్శకంగా, నిబంధనల ప్రకా రం, నిర్ణీత సమయంలో అందేలా ఉన్నతా ధికారులు పర్యవేక్షణ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం

కామారెడ్డి రూరల్,ఆగస్టు 14 ( నినాదం ) : పిట్లం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి గుజరాత్‌కు ఎన్.హెచ్-161 మీదుగా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న లారీని పిట్లం పోలీసులు పట్టుకున్నారు.పిట్లం ఎస్ఐ ఆంజనేయులు,సిబ్బంది వెంకటేష్,రాజేశ్వర్‌లతో కలిసి పిట్లం చౌరస్తా సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా,హైదరాబాద్ నుంచి నాందేడ్ వైపు వెళ్తున్న జిజె-25-యు-7022 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేశారు.లారీలో 632 పాలిథిన్ కవర్లలో సుమారు 30 టన్నుల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి,బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్లు పర్బత్ కరంటా దేవరాజ్,వయస్సు 52 సంవత్సరాలు,నివాసం బర్డోలి,సూరత్ జిల్లా,గుజరాత్; శరద్ ఆబా బచ్‌కర్,నివాసం ధూలే జిల్లా,మహారాష్ట్రతో పాటు బియ్యం తరలిస్తున్న వ్యక్తి ఇబ్రహీం,హైదరాబాద్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,పిట్లం ఎస్ఐ ఆంజనేయులు,సిబ్బంది వెంకటేష్,రాజేశ్వర్‌లను అభినందించారు.అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సమర్థవంతంగా పట్టుకుని స్వాధీనం చేసుకున్నందుకు వారి పనితీరును ప్రశంసిం చారు.ప్రజలకు పంపిణీ చేయాల్సిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం,నిల్వ చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# మెట్‌పల్లి కమిషనర్ నియామకంపై స్పష్టత ఇవ్వాలి...

మెట్ పల్లి ఆగస్ట్ 14 : (నినాదం): మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల జరిగిన నియామకానికి సంబంధించిన నిబంధనలు, అర్హతలు, కేడర్, సీనియారిటీ, డిప్యూటేషన్ తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వా లని ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షుడు అల్గొట్ సాయికు మార్ కోరారు. నియామక ప్రక్రియపై నెలకొన్న సందే హాలను నివృత్తి చేసేందుకు సంబంధిత వివరాలను వెల్ల డించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకాలం మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇన్‌చార్జి కమిషనర్‌గా సీనియర్ అధికారి బాధ్యతలు నిర్వహించిన నేపథ్యంలో, ఇతర శాఖ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారిని కమిషనర్‌గా నియమించడంపై ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. కమిషనర్ నియామకంలో కేడర్ సమానత్వం, సీనియారిటీ, పే స్కేల్, అర్హతలు, పరిపాలనా అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా? ఇతర శాఖ నుంచి డిప్యూటేషన్‌పై అధికారిని తీసుకురావాల్సిన పరిస్థితులు ఏమిటి? అనే విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.మున్సిపల్ పరిపాలనకు సంబంధించి పట్టణ ప్రణాళిక, మున్సిపల్ చట్టాలు, అభివృద్ధి పనులు, పన్నుల వసూళ్లు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అవగాహన, అనుభవం అవసరమని సాయికుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం జరిగిన నియామకం సంబంధిత సర్వీస్ రూల్స్, డిప్యూటేషన్ నిబంధనలకు అనుగుణంగా జరిగిందా అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించాలని కోరారు.నియామకంపై పట్టణంలో వివిధ రకాల ప్రచారాలు జరుగుతున్నాయని, వాటిపై ఎలాంటి ముందస్తు నిర్ధారణలకు రాకుండా ప్రభుత్వం అధికారిక వివరాలను వెల్లడించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు, డిప్యూటేషన్ ప్రక్రియ, కేడర్, అర్హతలకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచాలని కోరారు.అవసరమైతే సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత వివరాలను సేకరిస్తామని సాయికుమార్ తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నియామకంపై వ్యక్తమవుతున్న సందేహాలకు ప్రభుత్వం త్వరితగతిన స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, శివమణికంఠ, హరీష్, సాయికిరణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనకు చరమగీతం పాడాలి

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 15 ( నినాదం ): మోదీ పాలనకు చరమగీతం పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి అని కోరుతూ జగిత్యాల జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చివరి రోజు శుక్రవారం సిపిఐ నాయకులు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్, తహసీల్ చౌరస్తాల మీదుగా పాత బస్టాండ్ వరకు జీబు జాత ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో చాడ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు కేంద్రం కొమ్ముకాస్తు సామాన్యుల పాలిట గుది బండగా మారిందని మండివచ్చారు. గత 12 సంవత్సరాల పాలనలో దేశాన్ని అప్పుల మయంగా చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు పూర్తి స్థాయిలో కల్పించకపోవడంతో నిరుద్యోగుల పరిస్థితి అచమ్యగోచరంగా తయారైందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై సీపీఐ ఈ నెల 6 నుండి 14 వరకు దేశ వ్యాప్త పాదయాత్రలు, జీబు జాతలు చేపట్టిందన్నారు. ఈ ఆత్మవిశ్వాసంతోనే సెప్టెంబరు 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో బద్లావ్ జరూరీ పేరుతో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన ర్యాలీ చేపట్టనున్న వివరించారు. మార్పు కోసం చలో ఢిల్లీ కార్యాక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, రాజన్న సిరిసిల్లా జిల్లాల సీపీఐ జిల్లా కార్యదర్శులు చెన్న విశ్వనాథం, మంద సుదర్శన్, నాయకులు రాములు, మహేష్, సురేష్, భూమేశ్వర్ , హన్మంతు తదితరులు ఉన్నారు.

# ఉప్పొంగిన దేశభక్తి, వందేమాతరం. భారత్ మాతాకీ జై!

### కరీంనగర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' భారీ తిరంగా ర్యాలీ




కరీంనగర్, ఆగస్టు14(నినాదం):భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగంగా శుక్రవారం భారీ తిరంగా ర్యాలీని జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి రామ్‌నగర్ వరకు సాగిన ర్యాలీలో వేలాది మంది కళాశాల విద్యార్థులు, యువత, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు త్రివర్ణ పతాకాలు చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ పొడవునా 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం', 'జైహింద్' నినాదాలు మార్మోగాయి. త్రివర్ణ పతాకాల రెపరెపలతో కరీంనగర్ వీధులు దేశభక్తి ఉత్సాహంతో నిండిపోయాయి. యువతలో జాతీయ భావాన్ని, దేశంపై మమకారాన్ని పెంపొందించేలా ర్యాలీ ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రతి పౌరుడిలో జాతీయ భావాలను ఇనుమడింపజేసే గొప్ప కార్యక్రమమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు జాతీయ జెండా నీడన ఐక్యంగా నిలవాలని, త్రివర్ణ పతాక గౌరవాన్ని కాపాడుతూ దేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ర్యాలీని విజయవంతం చేసిన విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ మండలాలు, జోన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కళాశాలల విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో గంప వేణుగోపాల్‌కు ఘన సన్మానం...



మెట్ పల్లి ఆగస్ట్ 14 : పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో నింపు కుని, కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ కష్టకాలంలోనూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న గంప వేణు గోపాల్‌ను టీపీసీసీ (రూూ)--సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా గాంధీభవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా, మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ గంప వేణుగో పాల్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకె ళ్లేందుకు ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు మ్యాదరి శివాగ్ని, మగ్గిడి నందు, అచ్చంపేట నియోజకవర్గ యువ నాయకుడు వంగనూర్ శివకుమార్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకుడు మల్లె సునీల్, ఎన్ఆర్ఐ యువ నాయకుడు సూర్య రోహన్ దత్త తదితరులు పాల్గొన్నారు.

# ‘ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా’తో రామగుండంలో కదిలిన యువత..

## 2కే ఫిట్‌నెస్ ర్యాలీకి భారీ స్పందన.. మాస్ వర్కౌట్‌తో అదరగొట్టిన యువత

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రామగుండం, ఆగస్టు 14 (నినాదం):80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండంలో ‘ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా’ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ సహకారంతో ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో శుక్రవారం 2కే ఫిట్‌నెస్ ర్యాలీ, మాస్ వర్కౌట్, ఆరోగ్యం--ఫిట్‌నెస్, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.



### జాతీయ జెండాలతో 2కే ర్యాలీ

ఎన్‌టీపీసీ వద్ద ప్రారంభమైన 2కే ఫిట్‌నెస్ ర్యాలీ స్థానిక శాతవాహన పీజీ కళాశాల మైదానం వరకు కొనసాగింది. జాతీయ జెండాలు చేతబూని యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ‘ఫిట్ ఇండియా--హెల్త్ ఇండియా’ నినాదాలతో రామగుండం పరిసరాలు మార్మోగాయి.

### మాస్ వర్కౌట్‌తో ఆరోగ్య సందేశం

శాతవాహన పీజీ కళాశాల మైదానంలో మాస్ వర్కౌట్ నిర్వహించారు. అనంతరం ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడంతో పాటు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు.

### చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రామగుండం వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ముఖ్యంగా యువత ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.

### ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన దేశం

లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ అధ్యక్షురాలు అర్చనా--సంతోష్‌రావు అంబటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా దేశ బలానికి కూడా ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన దేశాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. ‘ఫిట్ ఇండియా--హెల్త్ ఇండియా’ సందేశాన్ని ప్రతి కుటుంబానికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.

### భారీగా పాల్గొన్న ప్రముఖులు

కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమారపు లావణ్య, భవాని, స్వరూప, శశికళ, గాలి సునీత, వొల్లాల సురేష్, ఎర్ర కొమురన్న, మహేందర్, కందుల సంధ్యారాణి, అబ్దుల్ షకీల్, శాతవాహన పీజీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, లయన్స్ క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ, ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





## ఖమ్మంపల్లి కర్కాసుల కుంటలో ఎర్రమట్టి ,బండరాళ్లు పోసిన పట్టించుకోని అధికారులు

### చెరువులో ఎర్రమట్టి పెద్దపెద్ద రాళ్లు పోసినా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ముత్తారం సబ్ డివిజన్ 2 అధికారులు

ముత్తారం 14ఆగస్టు (నినాదం): మం డలంలోని ఖమ్మం పల్లి గ్రామ శివారులో గల కర్కాసుల కుంటలో ఎర్రమట్టి బండరాళ్ల పోసిన నా రోజు శ్రీనివాస్ం/శీ లక్ష్మీనారాయణ అను వ్యక్తి ప్రభుత్వ భూమి ఒకరి దగ్గర కొని ఎలాంటి పట్టలేని భూమిలో లేవలింగు చేసి జెసిపి తో తీసిన పెద్దపెద్ద బండరాలను కర్కాసుల కుంటలో పోసినారు అని డి ఈ ఫిర్యాదు చేయడం జరిగినది ఆ యొక్క బండరాళ్లను మట్టిని తీపిస్తానని 6 నెలల నుండి చెప్పుకుంటూ పోతున్న డి ఈ ఇరిగేషన్ ఆఫీసు నుండి రెండుసార్లు కర్కాసుల కుంటలో పోసిన ఎర్ర మట్టి బండరాలను తీయాలని నా రోజు శ్రీనివాస్ కు రెండుసార్లు నోటీసులు ఇవ్వడం జరిగినది అయినా కానీ బండ రాళ్లు ఎర్రమట్టిని తీయడం లేదు విధులపై నిర్లక్ష్యం వహిస్తూ సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న డి ఈ మరియు ఏఈ గారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ కర్కాసుల కుంటలో పోసిన ఎర్ర మట్టి బండ రాళ్లను తీయించగలరని కలెక్టర్ గారిని కర్కాసులకుంట చెరువుపారకం రైతులు విన్నవించుకుంటున్నారు



## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: టీజీవీపీ

కామారెడ్డి, ఆగస్టు 14 (నినాదం): తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా నోడల్ అధికారికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు కూర్చొని చదువుకునేందుకు తగినన్ని బెంచీలు లేకపోవడం, క్రీడా మైదానాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం, కొన్ని కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నోడల్ అధికారికి వివరించారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎండి సమీర్ ఖాన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## వైకల్యాన్ని అధిగమించి జెఈఈ మెయిన్స్‌లో సత్తా

### ట్రిపుల్ ఐటీ సూరత్ సీఈఎస్ఈలో ప్రవేశానికి మద్దునూర్ యువకుడు శ్రీమాన్ గౌడ్ అర్హత

బుగ్గారం, ఆగస్టు 14 (నినాదం):శారీరక వైకల్యాన్ని అధిగమించి పట్టుదలతో చదివిన బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల తిరుపతి గౌడ్ కుమారుడు ఉయ్యాల శ్రీమాన్ గౌడ్ జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంక్ సాధించారు. దీంతో ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ఐటీ సూరత్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (జూజు) కోర్సులో ప్రవేశానికి అర్హత సాధించారు.వైకల్యం తన లక్ష్యానికి అడ్డంకి కాదని నిరూపించిన శ్రీమాన్ గౌడ్ విజయం విద్యార్థులకు, ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆయన విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మానవత్వం చాటిన రవి ఫౌండేషన్



నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 14 ( నినాదం):కష్టకాలంలో కన్నీటి కుటుంబానికి అండగా నిలిచి రవి ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ కాలనీకి చెందిన ఆశన్న అనే ఆటో డ్రైవర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడటంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కనీసం అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో పలువురు దాతలు స్పందించి తమవంతు సాయం చేయడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. శుక్రవారం నిర్వహించనున్న పెద్దకర్మకు సైతం అవసరమైన నిత్యావసర వస్తువులు సమకూర్చుకునే పరిస్థితి లేదని తెలుసుకున్న రవి ఫౌండేషన్ చైర్మన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్ ఆశన్న కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దకర్మ నిర్వహణకు అవసరమైన నిత్యావసర వస్తువులను అందించి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని పెద్దకర్మకు అవసరమైన సామగ్రిని అందించిన రవికుమార్‌కు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సయ్యద్ అజరుద్దీన్, బిక్కి దినేష్ కుమార్, నిగులపు లింగన్న, జాన అఖిలేష్, కొంతం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించే విధానాలను అడ్డుకోవాలి

### సెప్టెంబరు 1న చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

మంచిర్యాల, ఆగస్టు 14(నినాదం): మతోన్మాద రాజకీయాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప.. కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ విధానాల్లో ప్రాధాన్యం లేదని విమర్శించారు. బీజేపి ప్రభుత్వంకార్మికుల హక్కులను పరిమితం చేసే నాలుగు లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం వంటి అంశాలు కార్మిక వర్గంపై భారాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలమైందన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక, కార్మిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సెప్టెంబరు 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, కె.వీరభద్రయ్య, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్, కలిందర్ అలీఖాన్, లింగం రవి, రేగుంట చంద్రకళ, ముస్కే సమ్మయ్య, ఎస్కే బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారానికి చర్యలు

### 32వ డివిజన్‌లో మేయర్ మధుకర్ పర్యటన

మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం): ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యలపై ఆరా

డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల పరిస్థితి, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై స్థానికులతో చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైతే తన దృష్టికి లేదా సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని కోరారు.

**వర్షాకాలంలో ప్రత్యేక పారిశుద్ధ్యం**

ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఇందులో భాగంగా 32వ డివిజన్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బందితో పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతో పాటు డ్రైనేజీలను శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రంగా ఉంచడం, మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమలు, అంటువ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని పేర్కొన్నారు.



ప్రజల భాగస్వామ్యం అవసరం

మున్సిపల్ సిబ్బంది తమ పరిధిలోని పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అదే సమయంలో ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చూసుకోవాలని, డ్రైనేజీల్లో వ్యర్థాలను వేయకుండా సహకరించాలని కోరారు. ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే డివిజన్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు.

ఈ పర్యటనలో 32వ డివిజన్ అధికారి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపతి తిరుపతి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.15.70 కోట్ల బియ్యం బకాయిలు.. రైస్ మిల్లర్‌పై పీడీ యాక్ట్

మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం):ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్‌మిల్లర్ గంప సంతోష్‌కుమార్‌పై రామగుండం పోలీసులు పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. దండేపల్లి మండలం లింగాపూర్‌లోని ఎం/ఎస్ రామలక్ష్మణ్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న సంతోష్‌కుమార్.. రబీ 2022--23, 2024--25 సీజన్లలో మిల్లింగ్ కోసం 9,244.206 మెట్రిక్ టన్నుల ధాన్యం పొందినట్లు పోలీసులు తెలిపారు.ప్రభుత్వానికి 6,286.059 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,833.511 మెట్రిక్ టన్నులు మాత్రమే సమర్పించినట్లు వెల్లడించారు. దీంతో 4,452.548




మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బకాయి ఉండగా, దానికి సమానమైన సుమారు 6,170.643 మెట్రిక్ టన్నుల ధాన్యం దారి మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు.

**రూ.15.70 కోట్ల నష్టం**

ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని గత సీజన్ల బకాయిలతో కలిపి రూ.15,70,36,726గా నిర్ధారించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే నిందితుడిపై 2025, 2026లో దండేపల్లి, హాజీపూర్ పోలీస్‌స్టేషన్లలో మరో రెండు కేసులు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు.గతంలో కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించడంతో సాధారణ చట్టపరమైన చర్యలు నిరోధక ప్రభావం చూపలేదని పోలీసులు తెలిపారు. బెయిల్‌పై బయటకు వస్తే మళ్లీ ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించే అవకాశం ఉందన్న దర్యాప్తు అధికారుల నివేదిక ఆధారంగా పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు సీపీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థకు కీలకమైన ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

## భైంసా డివిజన్ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఐఎన్టియుసి ప్రత్యేక దృష్టి

నిర్మల్ ప్రతినిధి, భైంసా : ఆగస్టు 14 ( నినాదం): భైంసా డివిజన్ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ సమావేశం ఐఎన్టియుసి నాయకత్వంలో భైంసా మండలం వానలపాడులో శుక్రవారం నిర్వహించారు ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు గోపాల్ ప్రధాన కార్యదర్శి రాములు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సాయందర్, విట్టల్ నిర్మల్ జిల్లా క్యాషియర్ దానే పోశెట్టితో, పాటు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు బాసర మండల అధ్యక్షుడు జనార్ధన్, ముధోల్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, తానూరు మండల అధ్యక్షుడు దాన్ సింగ్, భైంసా మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, కుంటాల మండల అధ్యక్షుడు భోజన్న, కుబేర్ మండల అధ్యక్షుడు దిలీప్ హాజరయ్యారు సమస్యలపై చర్చ డివిజన్లో ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన ఫీల్ అసిస్టెంట్లు సమావేశానికి హాజరై తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా వేతనాల పెంపు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ ఎఫ్ టి తదితర అంశాల పై సమావేశంలో



సుదీర్ఘంగా చర్చించారు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు ప్రభుత్వానికి విజ్ఞప్తి ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచడంతోపాటు ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఎఫ్ టి ఈ ( ఫుల్ టైం ఎంప్లాయ్మెంట్) అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ సమస్యల ను ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు భవిష్యత్తు కార్యాచరణ సమావేశంలో మండల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు తమ సమస్యలను వివరించారు సమస్యల పరిష్కారానికై భవిష్యత్ కార్యాచరణ పై కూడా చర్చించారు యూనియన్ నాయకత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## కోటి 50 లక్షల రూపాయల నిధులతో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎడ్ బిడ్ తండా, ఎడ్ బిడ్, కిష్టాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే:

### గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికిన ప్రజలు:







నిర్మల్ ప్రతినిధి, ముధోల్ , ఆగస్టు 14 ( నినాదం): దశల వారిగా గ్రామీణ సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండాలో 32 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి భూమి పూజ, 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఎడ్ బిడ్ గ్రామం లో 30 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసి, 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, 20 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాలను ప్రారంభించారు. ముధోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం జరిగిందని, పనులు సైతం పూర్తి కావడం జరిగిందన్నారు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఇండ్ల మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడ్డ మాట వాస్తవమేనని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మూడు సంవత్సరాల కాలంలో పెద్ద మొత్తంలో నిధులు తేవడం జరిగిందని, రాబోయే రెండు సంవత్సరాల్లో అనుకున్న లక్ష్యం చేరుకునే విధంగా అభివృద్ధి చేపడుతామన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం లభించింది. మహిళా సమైక్య భవనాల నిర్మాణం కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు తో పాటు ఆయా మండలాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

---

### సాంస్కృతి సాంప్రదాయాలకు

## నిలయాలు శిశు మందిరాలు...

### బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర రెడ్డి






నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 14 ( నినాదం):శిశుమందిర్ పాఠశాలలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను సందర్శించారు. నూతన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్ లు గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, విఠల్, నరేష్, ఒడిసెల అర్జున్, సాత్విక్,ఈశ్వర్, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్, తో పాటు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

---

## ఇంటింటా జాతీయ జెండా... గుండెల్లో దేశభక్తి...

### జూలపల్లిలో ఘనంగా హర్ ఘర్‌తిరంగా ర్యాలీ...

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్ గౌడ్..




సుల్తానాబాద్, ఆగస్టు 14(నినాదం): దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాల ని,ప్రతి పౌరుడి హృదయం లోదేశభక్తి వెల్లివిరి యాలని బీజేపీ పెదపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అ మరగాని ప్రదీప్‌కుమార్ అన్నారు. హర్ ఘర్ తి రంగా కార్యక్ర మంలో భాగంగా జూలపల్లి మండల కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.సుమా రు వెయ్యి మంది విద్యార్థులు 200 మీటర్ల భారీ జాతీయ జెండాను చేతబట్టి ప్రధాన వీధుల గుం డా ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో మండల కేంద్రం మార్మోగగా, భారీ జెండా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన సమావేశంలో ప్రదీప్‌కుమార్ మాట్లా డుతూ,, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ యువతలో జాతీయ భావాల ను పెంపొందించాలని పిలుపునిచ్చారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర కన్వీనర్ కే.యాదవరాజు మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవం, స్వా తంత్ర్యం,సమైక్యతకు ప్రతీక అన్నారు.ఈకార్య క్ర మం మండల కన్వీనర్ నాగుల అన్వేష్ ఆధ్వర్యం లో నిర్వహించగా బీజేపీ మండలఅధ్యక్షుడు కొ ప్పుల మహేష్, నాయకులు, కార్యకర్తలు, బీజేవై ఎం నేతలు,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

---

## బీఆర్ఎస్ హాయంలో అభివృద్ధి జరిగితే.. మూడో స్థానమెందుకు

మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం): బీ ఆర్ ఎస్ హయాంలో అభివృద్ధి జరిగితే మంచిర్యాల ప్రజలు ఎన్నికల్లో మూడో స్థానానికి ఎందుకు పరిమితం చేశారో సమాధానం చెప్పాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. జరుగుతుంది బీఆర్ఎస్ నాయకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వీరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్‌పై చేసిన విమర్శలను ఆయన ఖండించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ ఉనికి కోసమే బీఆర్ఎస్ నేతలు అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. మాతా శిశు ఆసుపత్రి సమస్యలు, కూడ లి ప్రాంతంలోని ఇలాండ్ల తొలగింపు వంటి అంశాలపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారం లేకున్నా రఘునాథ్ వీరబెల్లి ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు. బీజేపీలో పదవులు వారసత్వంగా రావని, నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు.సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, జోన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులకు కేరాఫ్ ఆ కార్యాలయం...

## నెలలు గడిచిన ముందుకు సాగని వైనం

### ఆరోపణలతో అంతా అస్తవ్యస్తం..



మంథని ఆగస్టు 14 (నినాదం):ప్రజలకు సేవలందించాల్సిన ఆ కార్యాలయంలో మాత్రం సిబ్బంది, అధికారులు తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రతిరోజు పలు రకాల సమస్యల వినతి,పరిష్కారం కోసం పెద్ద సంఖ్యలో ఈ కార్యాలయానికి ప్రజలు వస్తుంటారు. సమస్యల వినతి దేవుడెరుగు కనీసం కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సైతం సమయానికి వచ్చిన దాఖలాలు లేవని ఆరోపణలు ఉన్నాయి. చిన్న సమస్యను సైతం భూతద్దంలో పెట్టి చూసి అన్నింటికీ నిబంధనలను అడ్డుగా చెప్పి కాలాన్ని గడుపుతున్నారని అపవాదు ఉంది. ఒక రోజులో అయ్యే పనికి నెలల తరబడి బాధితులు కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పలు పనుల నిమిత్తం ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికీ ఈ కార్యాలయంలో మాత్రం అలాంటి ఆదేశాలు పట్టించుకున్న దాఖలు లేవు. అన్నింటికీ నిబంధనను అడ్డుగా చెబుతున్న ఇదే కార్యాలయంలో బతికున్న రైతు భూమిని అతను చనిపోయినట్టు సెల్ఫ్ డెకరేషన్ తీసుకొని ఇతరులకు పట్టా చేయించడం వీళ్ళకే చెల్లింది. ఈ విషయంలో కార్యాలయం చెందిన సిబ్బంది సైతం సస్పెన్షన్ గురయ్యారు. వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా మార్చేందుకు ఓ వ్యక్తి గత రెండు నెలల క్రితం దరఖాస్తు చేసిన నేటికీ ఆ పని పెండింగ్ లోనే ఉంది. మరొక రైతు తనకు ఉన్న భూమి కంటే పట్టాదార్ పాస్ బుక్ లో తక్కువ నమోదు అయిందని రి సర్వే చేసి తన భూమి ఎక్కే విధంగా చేయాలని దరఖాస్తు చేసుకున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆ కార్యాలయంలో పెండింగ్ పనులే తప్ప పూర్తి అయిన పనులు వేళ్లపై లెక్కపెట్టొచ్చని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పరమార్లో ఉన్నతాధికారులకు తెలిసిన చర్యలు తీసుకుని ఎందుకు వెనకాడుతున్నారనేది అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**మోకా పంచనామా రిపోర్టు ఇవ్వడం లేదు**

**తహసిల్దార్ పై సర్పంచ్ ఆరోపణ**

మంథని మండలం గాజులపల్లి గ్రామ శివారులోని రోడ్డును కొందరు ఆక్రమించుకుంటున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్



కారెంగుల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గాజులపల్లి గ్రామానికి చెందిన గుమ్మునూరు శివారు సర్వే నెం. 209 లో ఉన్న భూమిలో గత 100 సంవత్సరాలుగా రోడ్డు ఉందని తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటడం జరిగిందని చెప్పారు. అయితే ఇదే గ్రామానికి చెందిన చెకినాల శ్రీనివాస్ ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మంథని తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన అనంతరం సర్వేర్, ఆర్ఐ, జిపిఓ, సర్పంచ్ సంయుక్తంగా మూడు రోజులక్రితం పంచనామా చేసినప్పటికీ ఈ మొఖా పంచనామ రిపోర్టు ఇవ్వనని తాసిల్దార్ పేర్కొంటున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మోకా పంచనామా రిపోర్టును తాసిల్దార్ ద్వారా తక్షణం ఇప్పించాలని, రోడ్డును ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుధాకర్ కోరారు. లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# 15వ డివిజన్ లో స్వచ్ఛజల సదుపాయం

మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం):ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ను మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. కలుషిత నీటి వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 15వ డివిజన్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండేలా..**

డివిజన్‌లోని ప్రజలకు తక్కువ వ్యయంతో, సులభంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకురావడం మంచి కార్యక్రమమని మేయర్ అన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్‌ను మేయర్ అభినందించారు.

**ఆరోగ్యమే లక్ష్యంగా..**

పట్టణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యత ప్రజల ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుందని, అందువల్ల ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించేందుకు మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ పేర్కొన్నారు. నీటి వినియోగంలో ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలని, ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మాజీ సర్పంచ్‌లు గోనె సంజయ్, ఓలపు శారద--రమేష్, వార్డు ఆఫీసర్ మహేష్, 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నార్ల మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో మాదిగ జేపీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### త్వరలో 'అలై బలై' కార్యక్రమం నిర్వహిస్తామన్న ఆసంపల్లి శ్రీనివాస్

మంథని, ఆగస్టు 14( నినాదం):మంథని పట్టణంలోని బి.ఎస్. బ్యాంకెట్ హాల్ లో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన మాదిగల ముఖ్య కార్యకర్తల శుక్రవారం సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యులు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఇంకా అనేక రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు చైతన్యవంతులు కావాలని, మన ఓటు మనదే అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా మాదిగలకు అవకాశాలు ఇవ్వని పార్టీలను ఓడించే దిశగా సమాజం నడవాలని అన్నారు. మాదిగలు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నామని, అందరం ఒక్కటిగా ఉండి మన బలాన్ని మన అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మాదిగల ఓటు మాదిగ అభ్యర్థికే పడేలా సమాజాన్ని మేల్కొలపడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. త్వరలో మంథనిలో మాదిగల అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించి మన బలాన్ని



చాటుతామని ఆ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల గట్టయ్య, కన్నూరి రాజబాపు, మంథని లక్ష్మణ్, కన్నూరి బాపు, వేల్పుల పోషం, బూడిద తిరుపతి, కాసిపేట సాంబయ్య, దేవల్ల విజయ్, కొయ్యల రాజమల్లు, కరుణ కృష్ణ, మంథని లింగయ్య, శ్రీకాంత్, రమేష్, బానేష్, శేఖర్, ప్రభాకర్, రమేష్, రామన్న, రాజేశ్వర్, ఓదెలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సారే రావాలి.. మళ్లీ కారే గెలవాలి...

### కేసీఆర్‌ను కలిసేందుకు పాదయాత్ర చేస్తున్న అభి మానులకు కాట్నపల్లిలో ఘన స్వాగతం...

సుల్తానాబాద్, ఆగస్టు 14 (నినాదం): తెలంగాణలో మరోసారి కేసీఆర్ నాయకత్వం రా వాలని, రాష్ట్ర అభివృద్ధి పునరుద్ధరించాలని ఆ కాంక్షిస్తూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి పాదయాత్రకు బయలుదేరిన కేసీఆర్ అభిమాను లకు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.కొ మురం భీం జిల్లా నుంచి జాడే తిరుపతి, దుర్గం శంకర్‌లు "సారే రావాలి.. మళ్లీ కారే గెలవాలి" అనే నినాదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్‌ను కలిసేందుకు పాదయాత్ర కొనసాగిస్తు న్నారు. ఈ సందర్భంగా కాట్నపల్లి గ్రామానికి చేరుకున్న వారికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వా గతం పలికి అల్పాహారంగా అరటి పండ్లు, మంచి నీరు అంద జేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాట్న పల్లి మా జీ సర్పంచ్ మోరపల్లి మోహన్‌రెడ్డి, ఐతరాజ్‌పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, గంద్ర అశోక్ రావు, కను కుంట్ల రామారావు, కావటి శ్రీరాములు యాదవ్, పార్టీ కన్వీనర్ బోయిని రాజమ ల్లయ్య, కాట్నపల్లి వార్డు




సభ్యుడు ఉమ్మెంతల సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ యువజన అధ్యక్షుడు దాసరి అనిల్ యాదవ్, పొన్నాల అంజి తదితరు లు పాల్గొన్నారు.పాదయాత్ర విజయవంతంగా కొ నసాగి, క్షేమంగా కేసీఆర్‌నుకలవాలని నాయకులు ఆకాంక్షించారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కలిసికట్టు గా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చా రు.